క్లుప్తంగా

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

శివ్వంపేట(నర్సాపూర్): వాహన నిబంధనలు అతిక్రమించిన వారికి పోలీసులు జరిమానా విధించారు. మంగళవారం తూప్రాన్ – నర్సాపూర్ హైవేపై వాహనాల తనిఖీ చేయగా, సరైన పత్రాలు లేని వాహనాదారులకు జరిమానా విధించడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. పెండింగ్ చలాన్లను వసూలు చేశారు.

గుండ్లపల్లిలో చెట్ల నరికివేత



గుండ్లపల్లిలో నరికివేసిన చెట్లు

శివ్వంపేట(నర్సాపూర్): ఎలాంటి అనుమతులు లేకుండా మండల పరిధి గుండ్లపల్లిలో వారం రోజుల నుంచి చెట్లను నరికివేస్తున్నారు. వాల్టా చట్టానికి వ్యతిరేకంగా కొందరు అక్రమార్కులు పచ్చని చెట్లను నేల కూల్చుతున్న ప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. పచ్చదనం పరిరక్షణ కోసం ఓ వైపు ప్రభుత్వం పాటుపడుతుంటే మరోవైపు భారీ వృక్షాలు యథేచ్ఛగా నరికివేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ చెట్ల నరికివేతపై మంగళవారం గ్రామస్తులు అటవీ సిబ్బందికి ఫిర్యాదు చేశారు.

ప్రయాణ ప్రాంగణం ప్రారంభం



టీ జంక్షన్ వద్ద ప్రయాణ ప్రాంగణాన్ని ప్రారంభించిన మెదక్ ఆర్టీసీ డీఎం సురేఖ

కొల్చారం(నర్సాపూర్): నిత్యం ఏడుపాయల మన దుర్గాదేవి దర్శనానికి వచ్చే భక్తులు పోతంశెట్టిపల్లి శివారులోనే ఏడుపాయలకు వెళ్లే టీ జంక్షన్ వద్ద ఎండలో వాహనాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. దీంతో స్పందించిన మెదక్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మంగళవారం డీఎం సురేఖ, ఎస్ఐ మహమ్మద్ గౌస్‌తో కలిసి చలువ పందిరితో కూడిన ప్రయాణ ప్రాంగణాన్ని భక్తుల సౌకర్యార్థం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రభాకర్, కండక్టర్ సంగమేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన ఉత్సవాలు



బేతాళస్వామికి పాచిబండ్ల ఊరేగింపు

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గంలో కొలువుదీరిన బేతాళ స్వామి ఉత్సవాలు వారం రోజులుగా వైభవంగా కొనసాగాయి. మంగళవారం పాచి బండ్ల ప్రదక్షిణతో ఉత్సవాలు ముగిశాయి. ఇందులో భాగంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. అల్లాదుర్గంతో పాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు బేతాళ స్వామిని దర్శించుకొని దీపారాధన చేసి, మొక్కులు తీర్చుకున్నారు.

బడిని కాపాడుకుందాం



గ్రామసభలో తీర్మానం చేస్తున్న గ్రామస్తులు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జెడ్పీపాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని బడిని కాపాడుకుందామని గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శేరిపల్లి ప్రాథమి పాఠశాల, జెడ్పీపాఠశాలలో విద్యార్థులు సంఖ్య తగ్గింది. దీంతో పాఠశాల హెచ్ఎంలు సురేశ్, తిరుపతి, ఉపాధ్యాయులు గ్రామపెద్దలను కలిసి పరిస్థితి వివరించారు. దీంతో మంగళవారం గ్రామసభను నిర్వహించారు. మొదటి దశలో ఇతర పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి అభ్యర్థించాలని, తర్వాత అవసరమైతే వారికి రేషన్ బంద్ చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, అమ్మపాఠశాల కమిటీ చైర్మన్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో సత్తాచాటిన విద్యార్థులు



జి.రాజేశ్వరి, (964)



సాత్వి, (889)



అరుణ్ కుమార్, (774)



స్ఫూర్తి(771)



ఇందు (449/500)



నరేష్ (347/440)



మధు (338/440)



సుహాన బేగం, 419

నర్సాపూర్: తమ కాలేజీలో 28. 73శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శేషాచారి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 181 మంది పరీక్షలు రాయగా, 52మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని రాయరావు సరస్వతీ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 54 మంది విద్యార్థులకు 47 మంది, ద్వితీయ సంవత్సరంలో 57 మందికి 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసులు అన్నారు.

బాలికలే టాపర్‌లు

రేగోడ్(మెదక్): స్థానిక మోడల్ కళాశాలలో బాలికలే టాపర్‌లుగా నిలిచారు. ఇంటర్ ఫలితాల్లో బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని సుహాన బేగం (బైపీసీ) 419 మార్కులు, ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థిని పూజ (బైపీసీ) 957 మార్కులు సాధించి కళాశాల టాపర్‌లుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు.

ఇంటర్‌లో విద్యార్థుల ప్రతిభ

పెద్దశంకరంపేట(మెదక్): ఇంటర్ ఫలితాల్లో జూనియర్ కళాశాలలో విద్యార్థులు పలువురు ప్రతిభ కనబర్చారు. మంగళవారం వెల్లడైన ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్‌లో 56 శాతం, ఫస్ట్ఇయర్‌లో 35 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు.

గురుకుల విద్యార్థుల జయభేరి



టి సాయిరాం (సీఈసీ) 970



కే సంధ్య(బైపీసీ) 945

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి ఎంజేపీ సీఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి సాయిరాం 970 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఎంపీసీ విద్యార్థులు గణేశ్, అనీల్‌కుమార్ 936 మార్కులు, నవీన్ బైపీసీ 923 మార్కులు సాధించారు. కౌడిపల్లి ఎస్టీ గురుకులంలో బైపీసీ విద్యార్థి రమావత్ శ్రీనివాస్ 925 మార్కులు సాధించారు. కౌడిపల్లి జీజేసీ బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సంధ్య 945 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీ విద్యార్థి కీర్తన 415 మార్కులు సాధించింది.

ఇంటర్ ఫలితాల్లో సిద్ధార్థ్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ శ్రీనివాస్ చౌదరి, ప్రిన్సిపాల్ మచ్చేంద్రనాథ్

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని సిద్ధార్థ్ ఆదర్శ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయపరంపర కొనసాగించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో అఫ్జైన్ జోయ 463/470, భాను వర్షిణి462/470, బైపీసీలో రుఖియా 434/440, నబీలా షహజీన్ 428/440, ఎంఈసీలో జితేష్ చౌదరి 484/500, సీఈసీలో అర్బాస్ 448/500 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో నాగ వైష్ణవి 985/1000, శృతి 976/1000, బైపీసీలో కష్పియా ఖలీమ్ 987/1000, దినేష్ 986/1000, సీఈసీలో అనిక్ శుక్లా, పవిత్ర 957/1000 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ శ్రీనివాస్ చౌదరి, ప్రిన్సిపాల్ మచ్చేంద్రనాథ్, అధ్యాపక బృందం అభినందించారు.

ఇంటర్ ఫలితాలల్లో గీతా విద్యార్థులు హవా



విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

తూప్రాన్: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తూప్రాన్ గీతా కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల కరస్పాండెంట్ రామాంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాలకు చెందిన విద్యార్థిని టి.కృతిక మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 468 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించగా, బైపీసీ విభాగంలో సీహెచ్.మహేశ్ 440 మార్కులకు 433 మార్కులు, సీఈసీ విభాగంలో సాజిద్ 500 మార్కులకు 468 మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఎన్.కీర్తన 1000 మార్కులకు 992 మార్కులు, బైపీసీ విభాగంలో శ్రీజ 994 మార్కులు, సీఈసీ విభాగంలో సీహెచ్.నిహారిక 969 మార్కులతో ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. అనంతరం కళాశాల చైర్ పర్సన్ పి.ఉష, ఎం.కృష్ణ, కె.ప్రసాద్‌తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

గిరిజన గురుకులంలో 83 శాతం ఉత్తీర్ణత



987 (ఎంపీసీ) ఆనంద్



984 (ఎంపీసీ) మధుకర్

నర్సాపూర్: అల్లూరి సీతరామరాజు గిరిజన బాలుర గురుకుల కాలేజీలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని స్థానిక ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 78 శాతం, ద్వితీయ సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో కె.ఆనంద్ 987 మార్కులు, టి.మధుకర్ 984 మార్కులు, టి. షక్రు 982మార్కులు సాధించారు. బైపీసీలో ప్రథోష్ 969 మార్కులు సాధించాడని, సీఈసీలో రాం చరణ్ 909 మార్కులు సాధించాడని చెప్పారు. ఒకేషనల్ కోర్సు ద్వితీయ సంవత్సరంలో అరవింద్ 970 మార్కులు సాధించారని శ్రీనివాస్ వివరించారు.

మోడల్ కాలేజీలో 85 శాతం..

చిన్నశంకరంపేట(మెదక్): ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలో మోడల్ కాలేజీ సీనియర్ ఇంటర్‌లో 85 శాతం ఉత్తీర్ణత సాధించగా, జూనియర్ ఇంటర్‌లో 73 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు ప్రిన్సిపాల్ వాణికుమారి తెలిపారు. చిన్నశంకరంపేట ప్రభుత్వ కళాశాలలో ద్వితీయ సంవత్సరం 80 శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరం 65 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శశిధర్ తెలిపారు.

నార్సింగిలో 81 శాతం..

నార్సింగి ప్రభుత్వ కళాశాలలో ద్వితియ సంవత్సం 81 శాతం, ద్వితీయ సంవత్సరం 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శంకర్‌గౌడ్ తెలిపారు. ఎంపీసీలో ఆర్.కీర్తన 948, బైపీసీలో జి.స్పందన 943 మార్కులతో టాపర్స్‌గా నిలిచారు.

మైనార్టీ గురుకులంలో 87శాతం..

నర్సాపూర్: ప్రభుత్వ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల కాలేజీలో ప్రథమ సంవత్సరంలో 56శాతం, ద్వితీయ సంవత్సరంలో 87శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ నసీమా షేక్ చెప్పారు.

హవేళిఘణాపూర్(మెదక్): మండల కేంద్రం హవేళిఘణాపూర్ ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో 86 ఉత్తీర్ణత సాధించినట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ విజయనిర్మల తెలిపారు.

మెదక్ కలెక్టరేట్: ఇంటర్ ఫలితాల్లో మెదక్ కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎంపీసీ ఫస్ట్‌ఇయర్ 10 విద్యార్థినులు పరీక్ష రాయగా, 9 మంది పాస్ కాగా 90 శాతం ఉత్తీర్ణతతో సాధించారు.

కొల్చారం(నర్సాపూర్): వెలుగొండ ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు

టేక్మాల్(మెదక్): ఇంటర్ ఫలితాల్లో టేక్మాల్ మోడల్ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను చాటినట్లు ప్రిన్సిపాల్ సాయిలు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో రామలీల (955), మహేశ్వరి (948), ద్వితీయ సంవత్సరం బైపీసీలో పూజ (960), కే సమత శ్రీ 946 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో ఎండీ.ఉజేర్ (872), విష్ణు (787) మార్కులు సాధించినట్లు తెలిపారు.

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 32 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

అల్లాదుర్గం కళాశాలలో 81 శాతం..

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్‌లో 81 శాతం, మొదటి సంవత్సరంలో 50 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు సిబ్బంది తెలిపారు. కళాశాల టాపర్‌గా ఎంపీసీ సెకండియర్‌లో కీర్తన 938 మార్కులు, బైపీసీలో ఆరుణ 924, సీఈసీలో స్వాతిక 899 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో రంషా 412, బైపీసీలో సౌమ్య 399 మార్కులు సాధించారు.



ఎంపీసీ నితీష్, 458



బాలకృష్ణ (991)



మోహన్‌యాదవ్, 971

చేగుంట(తూప్రాన్): ప్రభుత్వ జూనియర్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. చేగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ కంప్యూటర్ సైన్స్‌లో ద్వితీయ సంవత్సర పరీక్షలో 26 మంది విద్యార్థులకు 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ కళాశాలలో 65.38 శాతం విద్యార్థులు, మోడల్ కళాశాలలో 65 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

మ్యూచువల్‌గా ఉపాధ్యాయులు రిలీవ్



కౌడిపల్లిలో మ్యూచువల్ బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేస్తున్న ఎంఈఓ బాలరాజు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న అయిదుగురు ఉపాధ్యాయులను మంగళవారం మ్యూచువల్ బదిలీలో రిలీవ్ చేసినట్లు ఎంఈఓ బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. మండలంలోని పీర్యతండా పాఠశాల ఉపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, ధర్మాసాగర్‌లో రేణుక, రాయిలాపూర్‌లో అంజలిదేవి, వెంకట్రావ్‌పేటలో లక్ష్మీబాయ్‌తో పాటు స్పౌస్ కింద లింగంపల్లితండా పాఠశాల ఉపాధ్యాయురాలు సాయి నిఖిత బదిలీకాగా రిలీవ్ చేసినట్లు తెలిపారు. వారిస్థానంలో ఇతరులు వస్తారని చెప్పారు.

అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్



మాట్లాడుతున్న రాష్ట్ర బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షుడు

నర్సాపూర్ రూరల్: అంగన్‌వాడీ కేంద్రాలను పేద, మధ్య తరగతి కుటుంబాల గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం గావ్ చలో– బస్తీ చలో అభియాన్‌లో భాగంగా మండలంలోని నత్నయపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలతో మాట్లాడారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నగేష్, బీజేవైఎం మండలాధ్యక్షుడు రాజేశ్, బూత్ అధ్యక్షుడు నీలి సాయినాథ్, మహేశ్, రవి, కష్ణ, భీమ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఉచిత వైద్య శిబిరం**

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని అసైన్డ్ రాష్ట్ర భూ సమితి ప్రెసిడెంట్ బైండ్ల నందు సహకారంతో మల్లారెడ్డి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 పైగా గ్రామ ప్రజలకు బీపీ, షుగర్, థైరాయిడ్, ఈసీజీ, టెస్టులు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ప్రవంతి, సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, చంద్రం, సుధాకర్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

◆ **రైస్‌మిల్‌పై చర్యలు తీసుకోవాలి**

హవేళిఘణాపూర్(మెదక్): మండల కేంద్రం హవేళిఘణాపూర్ రాజరాజేశ్వరీ పారా బాయిల్డ్ రైస్‌మిల్ ద్వారా మురుగునీరు, బూడిద వచ్చి ఇళ్లలో పడి అనారోగ్యాల పడుతున్నామని సోమవారం స్థానికులు తహసీల్దార్ సింధూరేణుకాకు వినతిపత్రం అందజేశారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

◆ **నేడు భూభారతి చైతన్య సదస్సు**

వెల్దుర్తి(తూప్రాన్): రైతుల కోసం నూతనంగా చేపట్టిన భూ భారతి చట్టంపై బుధవారం చైతన్య సదస్సు నిర్వహించనున్నట్లు మాసాయిపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి అన్నారు. స్థానిక రైతు వేదికలో ఉదయం 10గంటలకు నిర్వహించే కార్యక్రమానికి కలెక్టర్ రాహుల్‌రాజ్ హాజరుకానున్నట్లు తెలిపారు.

◆ **వైభవంగా రామాలయ ఉత్సవాలు**

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంతో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రతిష్ఠ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఆలయంలో ధాన్యాదివాసం, వేదస్వస్తి గురు వందనం, హోమం నిర్వహించారు. బుధవారం ధ్వజరోహనం, సీతారామచంద్రుల విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

◆ **వైద్య కళాశాలలో ఆరోగ్య సదస్సు**

మెదక్ కలెక్టరేట్: పట్టణంలోని పిల్లికోటాల్ వద్ద గల ప్రభుత్వ వైద్య కళాశాలలో మంగళవారం ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీతా దేవి, డాక్టర్ శివదయాళ్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఫిజియాలజీ డిపార్ట్‌మెంట్ డాక్టర్ శాంత కుమారి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుమంత్ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయ, బోధన సిబ్బంది, మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

◆ **శభాష్‌పల్లిలో ఇరు పార్టీల దాడులు**

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని శభాష్‌పల్లిలో సోమవారం అర్ధరాత్రి బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాలు దాడులకు పాల్పడ్డారు. వాట్సాప్ గ్రూపుల్లో అనుచిత పోస్టులు పెట్టడడంతో గొడవకు కారణమైంది. దీంతో ఇరు పార్టీలకు చెందిన వ్యక్తులు దూషించుకోవడంతో పాటు దాడులు చేసుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాలు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోవడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మిర్జాపల్లితండాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను హౌసింగ్ పీడీ మాణిక్యం మంగళవారం పరిశీలించారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. డీఈ యాదగిరి, ఏఈ విద్యాసాగర్‌రావు, ఎంపీడీఓ దామోదర్, కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ గణేశ్ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జాతీయ రహదారి 765డీజీ పనుల నిమిత్తం గ్రామంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం

చేగుంట(తూప్రాన్): మండలంలోని మక్కరాజీపేట పాఠశాలలో సీఆర్పీలుగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబీకులకు ఉమ్మడి చేగుంట మండల ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. మక్కరాజీపేట కాంప్లెక్స్ పాఠశాలలో మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ.. మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయుల ఔదార్యం మేరకు రూ.3లక్షలను సేకరించినట్లు తెలిపారు. సేకరించిన డబ్బులను మృతుల పిల్లల పేర్లతో డిపాజిట్ చేయించి పంబంధిత పత్రాలను మృతులు రమేష్, శ్రీనివాస్ కుటుంబీకులకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమర్‌శేఖర్‌రెడ్డి, వెంకటరాంరెడ్డి, పాండు, సంఘాల నాయకులు నాగరాజు, మనోహర్, నర్సింహారావు, వెంకటేశ్, మీనీరాం, తిరుపతిరెడ్డి, పెంటాగౌడ్, సిద్దిరెడ్డి, విజయసేనారెడ్డి, రామకృష్ణ, సీఆర్పీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

నర్సాపూర్ రూరల్: చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని రెడ్డిపల్లిలో నోవార్టిస్ నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎర్త్ డే సందర్భంగా విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, ఓబీసీఎల్ అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ఓబీసీ సెల్ కార్యదర్శి మహేశ్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, శివ, ప్రసాద్ గౌడ్, నరేశ్, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

కొల్చారం(నర్సాపూర్): వేసవి దృశ్య గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాల ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకోవాలని జెడ్పీసీఈఓ ఎల్లయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల వివరాలతో పాటు గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఫీక్ ఉన్నిసా, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఈ ఉపాధి హామీ టీఏ మాకొద్దు



టెక్నికల్ అసిస్టెంట్‌ను బదిలీ చేయాలంటూ ఎఫ్ఏకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధికూలీలు

కొల్చారం(నర్సాపూర్): రెక్కలు నొప్పి పుట్టేలా ఉపాధి హామీ పనులు చేస్తున్న తమకు రోజువారి కూలీ వంద రూపాయలు పడడం లేదని, దీనికి కారణమైన టెక్నికల్ అసిస్టెంట్‌ను బదిలీ చేయాలని మండలంలోని ఎనగండ్ల గ్రామ ఉపాధి కూలీలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో దాదాపు 60 గ్రూపులు రెండు వారాల నుంచి స్థానిక మామిడి చెరువులో మట్టి పూడికతీత పనులు చేపడుతున్నారు. సోమవారం కొలతలకు వచ్చిన టెక్నికల్ అసిస్టెంట్ సుదర్శన్, కొలతలు తీసి రూ.70 నుంచి అత్యధికంగా కొందరికి రూ. 200 లోపు వస్తున్నాయంటూ చెప్పారు. దీంతో ఆగ్రహించిన ఉపాధి కూలీలు తాము చేసిన పనికి ఇంత తక్కువ డబ్బులు రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ సుదర్శన్ కావాలని తప్పుడు కొలతలతో తమ రెక్కల కష్టాన్ని దోచేస్తున్నారంటూ ఆరోపించారు. ఈ టెక్నికల్ అసిస్టెంట్ మాకొద్దంటూ, వెంటనే బదిలీ చేయాలని ఎంపీడీఓకు సమాచారం ఇవ్వాలంటూ అక్కడే ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ కవితకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయమే సాక్షి టెక్నికల్ అసిస్టెంట్‌ను వివరణ కోరగా వారు చేసిన పని ప్రకారమే కొలతలు తీయడం జరిగిందని, ఈ లెక్కన ఆ ప్రకారమే డబ్బులు రావడం జరుగుతుందని, ఎక్కడ తప్పు జరగలేదని సమాధానం ఇచ్చారు. అవసరమైతే మరోసారి కొలతలు చేయడానికి సిద్ధమన్నారు.

కొనుగోలు కేంద్రాలతో దళారులకు చెక్

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

పాపన్నపేట(మెదక్): ధాన్యం కొనుగోలు కేంద్రాలతో దళారి వ్యవస్థకు చెక్ పెట్టామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. మంగళవారం మండలంలో ఎల్లాపూర్, శానాయపల్లి, పొడిచన్‌పల్లి తండా, లక్ష్మీనగర్, కొత్తపల్లి, పాపన్నపేట, ఎంకెపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రమేశ్, మాజీ జెడ్పీటీసీ మల్లప్ప, ఆకుల శ్రీనివాస్, శ్రీకాంత్ తప్ప తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. మంగళవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో శివ్వంపేట, పాంబండ, పోతులబోగూడ, తాళ్లపల్లి తండాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు , జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షుడు మైసయ్యయాదవ్, పీఏసీఎస్ సీఈఓ మధు తదితరులు ఉన్నారు.

గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకోవాలి



వినతిపత్రం అందిస్తున్న నిరుద్యోగ పాఠకులు

నర్సాపూర్: జిల్లాలోని గ్రంథాలయాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో నిర్మించిన టాయిలెట్స్‌ను ఆమె మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని గ్రంథాలయాల్లో నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు సమకూర్చాలని పలువురు పాఠకులు ఉమా, రాణి, రేణుక, నాగరాజు, ఉమేశ్, సురేశ్ తదితరులు సుహాసినిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. లైబ్రేరియన్ యాదగిరి పాల్గొన్నారు.